www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం · తెలుగు దిన పత్రిక · www.nagaranijam.com

| సంపుటి : 13 | సంచిక : 245 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 24 సోమవారం, నవంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 245 | Rangareddy | Editor : Yela.Purushotham | 24 Monday ,November 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

## 'మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం'

- రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



ఇబ్రహీంపట్నం, నవంబర్ 23 ( నగరనిజం ) : మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు దుద్దీల్ల శ్రీధర్ బాబు అన్నారు. మహిళలను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆదివారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని కొంగరకలాన్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి జిల్లా డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మహిళల ఇష్టాలకు అనుగుణంగా సిరిసిల్ల చేనేత కార్మికులతో ఇందిరమ్మ చీరలను తయారు చేయించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నట్లు వివరించారు. చీరాల పంపిణితో మహిళల ముఖాల్లో చిరునవ్వులు చిందుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు మేలు చేకూరుతందని చెప్పారు. మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, శాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కార్పొరేషన్ చైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నర్సింహా రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, పీడీ శ్రీలత, ఐకేపీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బి నైన్త్ పేజ్‌లో ఘనంగా శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శత వసంతాల వేడుకలు



హైదరాబాద్ నవంబర్ 23 (నగరనిజం న్యూస్ ): శ్రీ ఆంజనేయ ఆది లీల ఫౌండేషన్ న్యూఢిల్లీ సంస్థ, మాతృదేవోభవ సంస్థ, మన రామ రాజ్యం సాయి సి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కెపిహెచ్ బి నైన్త్ పేజ్ లోని శ్రీ సిద్ధి బుద్ధి వినాయక స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శత వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:30 కి ప్రార్థనతో ప్రారంభమై భజన సంకీర్తనలతో ఉపన్యాసాలతో ఈ కార్యక్రమం ప్రారంభమై అన్నదాన వితరణతో ఈ కార్యక్రమం ముగిసింది. భక్తులు అనంతపురం, కడప కర్నూలు జిల్లాల నుంచి కూడా ఈ కార్యక్రమానికి హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ భగవాన్ సత్య సాయిబాబా జీవిత విశేషాలను వారి నిర్వహించిన సేవా కార్యక్రమాలను, భక్తులు యొక్క అనుభవాలను, వారి సొంత అనుభవాలను భగవాన్ సత్య సాయి బాబా గురించి వివరించారు. శివాజీ మహారాజ్ క్షాత్ర పరిషత్ అధ్యక్షుడు శ్రీ శ్రీ శ్రీ యోగేష్ మహారాజ్ మాట్లాడుతూ ఇతరుల మనుషుల కష్టాలకు స్పందించే సాయం చేసినప్పుడు మాత్రమే మానవ జన్మ సార్థకం అవుతుందని, రోజు భగవద్గీతను చదవడం వల్ల జ్ఞానసిద్ధి మోక్షసిద్ధి కలుగుతాయని, మనుషులు స్వార్థ చింతన మాని, భగవత్ చింతన చేయాలని, అమ్మానాన్నల గౌరవించాలని అన్నారు. షిరిడి సాయి ప్రచారకులు శ్రీనివాసులు మాట్లాడుతూ షిరిడి సాయి పుట్టపర్తి సాయి ఇద్దరి జీవిత లక్ష్యాలు ఆశయాలు ఒకటేనని, ఇద్దరి జీవితము అన్నదాన సేవతోనే తరించిందని అన్నారు. మాతృదేవోభవ అధ్యక్షులు కే సాయి శ్రీధర్ మాట్లాడితే అన్నదాన కార్యక్రమ విశేషతను వివరించారు. న్యూఢిల్లీ నుంచి వచ్చిన యోగేశ్వర నాయక్ సత్య సాయి లోని మాతృ తత్వాన్ని వివరించారు. మన రామరాజ్యం ఫౌండేషన్ చైర్మన్ ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని ఉదయం ప్రసాద వితరణను చేశారు ఈ కార్యక్రమంలో అతిధులుగా రామకృష్ణంరాజు సీతారామరాజు ఇంకా ఎందరో భక్తులు హైదరాబాదు నుంచి నలుమూల నుంచి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ అధిష్టానంపై గుమ్ముల గుస్సా..!

- కాలమే సమాధానం చెబుతుం దని తీవ్ర వ్యాఖ్యలు
- రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో వలస నాయకులకే పెద్దపీట
- మానాన్న ఎమ్మెల్యే, ఎంపీనో ఐతే నాకూఎమ్మెల్యే పదవి వచ్చేది
- డిసిసి అధ్యక్ష పదవిపై నిరాశ నిస్పృహలు
- మంత్రి కోమటిరెడ్డి అనుకుంటే 24 గంటల్లో ఆర్టీసీచైర్మన్ అట్టే వస్తుంది
- మీడియా సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

మిగతాది 2లో



నల్లగొండ , నవంబర్ 23, నగర నిజం: నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నియామకంపై రాజకీయ రచ్చ చెల రేగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డిగా గంపెడాశ పెట్టుకున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షడు గుమ్ముల మోహ న్ రెడ్డి పార్టీ అధిష్టానంపై కస్సుబుస్సు లాడాడు. తనను వరిస్తుంద నుకున్న డిసిసి పదవి పున్న కైలాష్ నేతను వరివచడంతో గుమ్ముల కి నుక వహించాడు. ఈ మేరకు

## తూప్రాన్‌లో మైక్రో ఫైనాన్స్ దౌర్జన్యాలు వివాహిత ప్రాణాలు బలి





- 20,000 కోసం క్రిష్ బ్యాంక్ ఒత్తిడి వరలక్ష్మి చెరువులో దూకి ఆత్మహత్య.
- రుణ వసూలుదారుల వేధింపులు మరో కుటుంబాన్ని కూల్చేశాయి.
- తూప్రాన్‌లో కలకలం -ఫైనాన్స్ ఒత్తిడితో వివాహిత ఆత్మహత్య

మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్:ఫైనాన్స్ రుణ వసూలుదారుల ఒత్తిడి మరో కుటుంబాన్ని విషాదంలోకి నెట్టేసింది. తూప్రాన్‌కు చెందిన ఎండ్రెల్లి వరలక్ష్మి (35) చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, క్రిష్ బ్యాంక్ ప్రైవేట్ మైక్రో ఫైనాన్స్ సిబ్బంది వరలక్ష్మి ఇంటికి తరచూ వెళ్లి రుణ బాకీ చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేసినట్లు ఆరోపిస్తున్నారు. మొత్తం 70,000 రుణం తీసుకున్న ఆమె ఇప్పటికే కిస్తీలు చెల్లించినప్పటికీ, ఇంకా మిగిలిన 20,000 కోసం రోజువారీ వేధింపులు కొనసాగినట్లు కుటుంబం తెలిపింది. ఈ ఒత్తిడిని భరించలేక, ఆదివారం ఉదయం వరలక్ష్మి తూప్రాన్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందిన వెంటనే 108 అంబులెన్స్ చేరుకుని, తిరుపతి-పైలట్ భాను ప్రసాద్ కలిసి ఆమెను ఆసుపత్రికి తరలించినా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి భర్త క్రిష్ణ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబంపై ఈ ఘటన మరింత విషాదాన్ని మిగిల్చింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, క్రిష్ బ్యాంక్ వసూలుదారుల పాత్రపై దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రముఖ సంఘ సేవకులు కాశమల్ల కృష్ణకు ఆత్మీయ సన్మానం



హైదరాబాద్ నవంబర్ 23 (నగరనిజం న్యూస్ ) ప్రముఖ న్యాయవాది ప్రముఖ సంఘ సేవకుడు మానవతావాది అయినా కాశముల కృష్ణకు ప్రముఖ న్యాయవాది పమేలా కృష్ణయ్య ఆయన నివాసంలో కలిసి ఘనంగా శాల తో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరూ మానవతా హృదయంతో ఒకరికి ఒకరు సహకరించుకోవాలని అన్నారు. ఆపదలో ఉన్నవారు ఎవరైనా సరే పిలిస్తే పలికే కృష్ణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కారంగా అవినాష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల చేతుల్లో అవుసులోని కుంటకట్ట





మెదక్ బ్యూరో: నగర నిజం : తూప్రాన్ పట్టణ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయానికి కూత వేటు దూరం వెళ్లే మార్గంలో అవుసులోని కుంట కట్టను రాత్రుల్లో అక్రమార్కులు మట్టిని తవ్వి కుంట కట్టను మాయం చేస్తున్న వైనం. గత మూడు రోజుల నుండి అర్ధరాత్రి వేళలో అక్రమార్కులు కుంటకట్టను జెసిపిలతో తొలగించడం జరుగుతుందని సమీపస్తులు తెలిపారు. అసలు దీని వెనకాల ఉన్న ఆంతర్యం ఏమిటి? అర్థం ఏమిటి? తూప్రాన్ పట్టణంలో కుంట కట్టలను తొలగించే సాంప్రదాయానికి శ్రీకారం చుడుతున్నదీ ఎవరు అనే కోణంలో మున్సిపల్ పట్టణ ప్రజలు ఆలోచిస్తున్నారు! అవుసులోని కుంటకట్ట కింది భాగంలో కొందరు రియల్ వ్యాపారులు ప్లాటింగ్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో కుంటకట్ట మట్టిని యంత్రాల సహాయంతో తొలగించి రహదారి మరమ్మత్తులను పోయడం జరుగుతుంది. ప్రభుత్వ శిఖం సంబంధించిన అవుసులోని కుంటకట్ట ప్రభుత్వ ఆధీనంలో ఉండగా మరి రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నట్టు! పక్కా ప్లాన్ ప్రకారమే తూప్రాన్ ప్రధాన రహదారి నుండి 30 ఫీట్ల రోడ్డును ఆర్డీవో కార్యాలయానికి వెళ్లే రోడ్డుకు అనుసంధానం చేసే యోచనలో కొందరు ఉన్నట్లు తెలియవస్తుంది. దీనితోపాటు రియల్ వ్యాపారులకు కలిసి వచ్చే అంశంగా రూపకల్పన జరుగుతుందనేది నగ్న సత్యం. అయితే గతంలో రజకుల జీవనోపాధి కొరకు అవుసులోని కుంటకట్ట దిగువ భాగం ధోబి ఘాట్ కేటాయించడం జరిగింది. అంతేకాకుండా మున్సిపల్ పట్టణ ప్రజల సౌకర్యార్థం ఒక పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణంలో ఉన్నది. ఇదిలా ఉండగా అవుసులోని కుంటకట్టను అక్రమంగా తొలిచి కార్యక్రమాన్ని చేపట్టినది ఎవరో రెవెన్యూ అధికారులే తెలియజేయాలి మరి.



## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ప్రశాంతం





నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 23 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ లో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస) రాతపరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మొత్తం 747 మందికి గానూ 706 మంది విద్యార్థులు హాజరయ్యారు. 41 మంది గైర్హాజరయ్యారు. జడ్పీ హైస్కూల్ బాలుర, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## పసిబిడ్డ వైద్యానికి వెస్సో రూ.60 వేల ఆర్థిక సాయం



హైదరాబాద్ నవంబర్ 23 (నగరనిజం న్యూస్ )హైదరాబాద్, కర్మన్ ఘాట్ కు చెందిన నారోజు శ్రీశైలం(35) అద్దె ఇంటిలో నివసిస్తూ, జీవనోపాధి గా కార్పెంటరీ పని చేస్తున్నారు. వీరికి ఇటీవల జన్మించిన బాబు కు పుట్టిన కొద్ది రోజులకే శ్వాస సంబంధిత తీవ్రమైన సమస్యలు ఎదురయ్యాయి. వెంటనే వనస్థలిపురంలోని లాలిత్య హాస్పిటల్లో చేర్పించగా, వైద్యులు దీనిని లారింగో మలేసియా వ్యాధి గా నిర్ధారించారు. ఈ వ్యాధిలో శ్వాసనాళం పై భాగంలోని మృదుల కణజాలం కిందికి వాలి, శ్వాసలో అడ్డంకి ఏర్పడుతుంది. వైద్యుల సలహా మేరకు, దాదాపు 4 లక్షల రూపాయల ఖర్చుతో, పెద్ద శస్త్రచికిత్స చేయించడం జరిగింది. ఈ మొత్తాన్ని వారు బంధువుల వద్ద అప్పు తీసుకుని, తమ వద్ద ఉన్న కొంత బంగారాన్ని అమ్మి సమకూర్చు కోవడం జరిగింది. అయితే, బిడ్డకి ఇంకా శ్వాసలో ఇబ్బంది కొనసాగు తున్నందున, తిరిగి పరీక్షించిన వైద్యులు, తక్షణమే మరొక శస్త్రచికిత్స అవసరం అని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స కోసం దాదాపు ?2 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు.మహేశ్వరం మండలం మనుమయ సంఘం అధ్యక్షులు దంతోజు ప్రభాకరాచారి ద్వారా ఆర్థిక సహాయం అందించమని కోరుతూ పసివాడి తండ్రి శ్రీశైలం వెస్సో ట్రస్ట్ ను ఆశ్రయించారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో శ్రీశైలం కు 60,600 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ నాలుగు నెలల పసి ప్రాయంలో, శ్వాసకోశ సంబంధిత వ్యాధితో జీవన్మరణ పోరాటం చేస్తున్న పసిబిడ్డ శస్త్రచికిత్స నిమిత్తం, ఆర్థిక సహాయం చేసి, ఆదుకొన్న గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# శబరిమలలో పుకార్లను నమ్మకండి








- సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్
- శబరిమల కొండపై అయ్యప్పను దర్శించుకున్న సామాజికవేత్త శివ ముదిరాజ్
- దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపిన తీగల శివ ముదిరాజ్

రాజేంద్రనగర్,నవంబర్ 23 (నగరనిజం ప్రతినిధి): శబరిమల క్షేత్రంలో దర్శనానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ పేర్కొన్నారు. అయ్యప్ప స్వాములు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంబ నదిలో స్నానం చేసుకొని అయ్యప్ప స్వామిని దర్శించుకుంటున్నారని ఆయన వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన సామాజికవేత్త శివ ముదిరాజ్ ఆదివారం నాడు శబరిమల క్షేత్రానికి చేరుకొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. పంబ నదిలో స్నానమాచరించిన అనంతరం కాలినడకన శబరిమల క్షేత్రానికి చేరుకున్నారు ఆయన. ఈ మేరకు శబరి గిరీశుడిని దర్శించుకుని హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు.

అయితే పంబా నదిలో స్నానం ఆచరించడం వల్ల వివిధ చర్మ వ్యాధులు వస్తున్నాయని, అయ్యప్ప స్వామి దర్శనానికి భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారని సోషల్ మీడియాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయని తీగల శివ ముదిరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను అయ్యప్ప స్వామి భక్తులు నమ్మరాదని ఆయన స్పష్టం చేశారు. పంబా నదిలో పుణ్యస్నానం ఆచరించిన అనంతరం అయ్యప్ప స్వాములు ఎంతో సులభంగా కొండపై అయ్యప్ప స్వామిని దర్శించుకుంటున్నారని ఆయన వివరించారు. అయ్యప్ప స్వామి దర్శనం సులభతరం చేసేందుకు కేరళ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని తీగల శివ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అయ్యప్ప స్వామిని దర్శించుకుని వస్తున్నారని అందుకు తామే నిదర్శనమని శివ ముదిరాజ్ చెప్పారు. అయ్యప్ప స్వామి సన్నిధిలోని పంబానదిలో స్నానం ఆచరిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయ్యప్ప స్వామి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తీగల శివ ముదిరాజ్ ప్రకటించారు.

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్





- కుటుంబ సమేతంగా నరసింహ స్వామిని దర్శించుకున్న కొండా పరమేష్ గౌడ్
- ఇటీవల కొండా పరమేష్ గౌడ్ తల్లి బాల కిష్టమ్మ అనారోగ్యంతో మృతి

రాజేంద్రనగర్,నవంబర్ 23 (నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్నారు. ఆదివారం నాడు కుటుంబ సమేతంగా యాదగిరిగుట్టకు వెళ్లిన కొండా పరమేష్ గౌడ్.... స్వామివారిని దర్శించుకున్నారు. బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ తల్లి కొండా బాల కిష్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. అదేవిధంగా పరమేష్ గౌడ్ మామ సైతం ఇటీవల అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో దశదినకర్మ కార్యక్రమాలు.... కృష్ణా నదిలో అస్థికల నిమజ్జనం తర్వాత కొండా పరమేష్ గౌడ్ కుటుంబ సమేతంగా ఆదివారం నాడు లక్ష్మీ నరసింహస్వామి దర్శనం నిమిత్తం యాదగిరిగుట్టకు వెళ్లారు. ఈ మేరకు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని హైదరాబాద్ కు బయలుదేరారు. ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందిన తన తల్లి బాలకృష్ణ తో పాటు మామ పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుడిని వేడుకున్నట్లు కొండా పరమేష్ గౌడ్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిన మరికల్ శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులు





నవంబర్ 23,(నగరనిజం ప్రతినిధి)నారాయణపేట జిల్లా కేంద్రంలో భజరంగ్ దళ్-విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి భగవత్ గీతా కంఠస్థ పోటీలలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన మరికల్ మండల కేంద్రంకు చెందిన శ్రీవాణి పాఠశాల విద్యార్థులు.జిల్లా ఉన్నత స్థాయిలో కృష్ణవేణి మొదటి స్థానం మరియు నరేందర్ రెండవ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించడం జరిగింది.అదేవిదంగా మాధ్యమిక స్థాయిలో నిషు మూడవ స్థానం లో నిలవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం పూర్ణిమ వెంకటేశ్వర్లు మరియు ప్రిన్సిపాల్ వినీతమ్మ,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేయడం జరిగింది.

# బెహరిన్ - హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు


- ముంబాయి విమానాశ్రయానికి విమానం దారి మళ్లింపు
- ముంబాయి ఎయిర్పోర్టులో విమానం అత్యవసర ల్యాండింగ్
- శంషాబాద్ విమానాశ్రయంలో విస్తృతంగా సోదాలు నిర్వహించిన సీఐఎస్ఎఫ్




రాజేంద్రనగర్,నవంబర్ 23 (నగరనిజం ప్రతినిధి): ఆకతాయిల నుండి విమానాలకు బాంబు బెదిరింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా ఆదివారం నాడు బెహరీన్ నుండి హైదరాబాద్ వస్తున్న గల్ఫ్ ఎయిర్ లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు రావడంతో విమానాన్ని ముంబాయి విమానాశ్రయానికి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. మరోవైపు హైదరాబాద్ రావాల్సిన విమానం ముంబాయికి దారి మళ్ళించడంతో హైదరాబాద్ రావాల్సిన ప్రయాణికులు ఒక్కసారిగా బెంబేలెత్తిపోయారు. ఎయిర్పోర్ట్ వర్గాల కథనం ప్రకారం... ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు బెహరిన్ నుండి హైదరాబాద్ కు వస్తున్న జిఎఫ్ 274 విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ సందేశం వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్పోర్ట్ వర్గాలు.... విమానాన్ని ముంబాయి విమానాశ్రయానికి దారి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ప్రయాణ సమయంలో విమానంలో 154 మంది ప్రయాణికులు ఉన్నట్లుగా ఎయిర్పోర్ట్ వర్గాలు ప్రకటించాయి. అయితే హైదరాబాద్ చేరుకోవాల్సిన విమానం ముంబాయి విమానాశ్రయానికి మళ్ళించడంతో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. విమానం ముంబాయి విమానాశ్రయంలో సేఫ్ గా ల్యాండ్ అయ్యాక అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది విమానంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అయితే విస్తృత తనిఖీల అనంతరం విమానంలో ఎలాంటి బాంబు లేదని భద్రతా సిబ్బంది ప్రకటించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు బెహరిన్ నుండి హైదరాబాద్ వస్తున్న గల్ఫ్ ఎయిర్ లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో భద్రత సిబ్బంది అప్రమత్తమయ్యారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దింపి విమానాశ్రయంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కాగా ముంబాయి విమానాశ్రయానికి మళ్లించిన గల్ఫ్ ఎయిర్లైన్స్ విమానంలో ఎలాంటి బాంబు లేదని భద్రత సిబ్బంది తేల్చిన నేపథ్యంలో విమానం ఎట్టకేలకు ఆదివారం ఉదయం 11:30 కి హైదరాబాద్ చేరుకుంది.



## పలు వివాహ శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ నవంబర్ 23 ( నగరనిజం ప్రాతినిది ఎర్రం నాగేంద్రం)కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామానికి చెందిన కాటం ఈశ్వరయ్య గారి ఆహ్వానం మేరకు వారి కుమారుడు మౌలాలి లాస్య వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. సోమశిల గ్రామానికి చెందినమాజీ ఎంపీటీసీ పెద్దమారు బాల్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు కొల్లాపూర్ లోటస్ గార్డెన్ లో వారి కుమారుడు అశోక్ కుమార్ రెడ్డి అక్షర వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు పెద్దకొత్తపల్లి మండలం పీఎంఆర్ గార్డెన్ లో మహేష్ ప్రత్యూష రాణి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ ఎస్ నాయకులు రాజేష్ గౌడ్ ఆహ్వానం మేరకు వెన్నచర్ల గ్రామంలో వారికుమార్తె హద్విక పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధిష్టానంపై గుమ్మల గుస్సా..!

మొదటి పేజీ తరువాయి

ఆయన ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రైవేట్ క్యాంప్ కార్యా లయంలో ఏర్పా టు చేసిన మీడి యా సమావేశంలో డిసిసి పీఠం మి స్ కావడంపై రుసరుసలాడాడు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జి ల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి పదవు ల పందేరంపై అందరి మాదిరిగానే నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆశ పెట్టు కున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే అన్ని జిల్లాలకు ఏఐసీసీ శ నివారం ఏఐసీసీ శనివారం రాత్రి డీసీసీ అధ్యక్షులను ప్రకటించిన నేప థ్యంలో అధ్యక్ష పదవిపై ఎన్నో ఆశ లు పెట్టుకున్న గుమ్మల మోహన్ రె డ్డికి ఆశలు అడియాశలయ్యాయి. తనకు అధిష్టానం మొండి చేయి చూపుతూ డీసీసీ అధ్యక్ష పీఠం పు న్న కైలాస్ నేతను నిర్ణయించడంతో గుమ్మల మోహన్ రెడ్డి అగ్రహోదగ్రుడయ్యాడు. పలువురు ఉమ్మడి జిల్లా సీనియర్ నేతల ప్రమేయంతో పున్న కైలాస్ నేత జిల్లా కాంగ్రెస్ అ ధ్యక్షుడిగా నియాకమయ్యారు. దీం తో ఆయన అధిస్థానం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై ఘాటైన వ్యా ఖ్యలతో బాణాలు ఎక్కుపెట్టారు.నల్లగొండ ముఖ్యనేతలతో కలిసి ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ అవకాశం వచ్చిన ప్పుడల్లా డిసిసి పదవి అడిగినా మంత్రి కోమటిరెడ్డి అనుచరడనే కా రణం, కులం కార్డు కారణంగా తన కు పదవి దూరమైందని వ్యాఖ్యా నించారు. కులం నా డీసీసీ పదవిని లాక్కుందని, కాంగ్రెస్ పార్టీలో వా ర్డు మెంబర్ కాకున్నా డీసీసీ కావొవ చ్చునని గుర్తు చేశారు.

# శంషాబాద్‌లో పరిమళించిన మానవత్వం

















- అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ మంచర్ల నర్సింగ్ రావు కు నేతల ఆపన్న హస్తం
- వి6 రిపోర్టర్ నర్సింగ్ కు పలువురు నేతల పరామర్శ

**రాజేంద్రనగర్,నవంబర్ 23 (నగరనిజం ప్రతినిధి):**రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలతో పాటు పలువురు సామాజికవేత్తలు మానవత్వాన్ని చాటుకుంటున్నారు. గుండెపోటుకు గురై తీవ్ర అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ సీనియర్ జర్నలిస్ట్ వి6 మరియు వెలుగు రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావు కు రాజకీయ నాయకులతో పాటు పలువురు సామాజికవేత్తలు ఆపన్న హస్తం అందించారు. నేతల చేయూతతో జర్నలిస్ట్ నర్సింగ్ అలియాస్ నర్సింగ్ రావు ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన టీయూడబ్ల్యూజే సభ్యుడు వి6 మరియు వెలుగు రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావు 10 రోజుల క్రితం శంషాబాద్ పరిధిలోని హుడా కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. గాయం కాస్త ఇన్ఫెక్షన్ కు దారి తీయడంతో పరిస్థితి విషమించి గుండెపోటుకు దారి తీసింది. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆయన మొదట శంషాబాద్ లోని లిమ్స్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని స్టార్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రముఖ కార్డియాలజిస్ట్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి సారథ్యం లోని వైద్యుల బృందం గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి గుండె సంబంధిత వ్యాధిని గుర్తించారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయం వల్ల శరీరంలో అంతర్గతంగా ఇన్ఫెక్షన్ సోకినట్లుగా గుర్తించారు. ఈ నేపథ్యంలో ఇన్ఫెక్షన్ ను తగ్గించడానికి ఐదు రోజులపాటు స్టార్ ఆసుపత్రిలో వైద్యం నిర్వహించారు. అయితే ఇన్ఫెక్షన్ తగ్గకపోవడంతో ఐదు రోజులు అనంతరం జర్నలిస్ట్ నర్సింగ్ ను ఆయన కుటుంబ సభ్యులు శంషాబాద్ లోని లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుత నర్సింగ్ లిమ్స్ ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.

## జర్నలిస్టు మంచర్ల నర్సింగ్ రావు కు నేతల చేయూత

అయితే తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో కోలుకుంటున్న జర్నలిస్ట్ మంచర్ల  నర్సింగ్ అలియాస్ నర్సింగ్ రావు కు శంషాబాద్ కు చెందిన పలువురు రాజకీయ నాయకులు, సామాజికవేత్తలు అండగా నిలిచారు. ఈ మేరకు శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత డాక్టర్ దిద్యాల రామరాజ్, శంషాబాద్ మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల దాసు, శంషాబాద్ మాజీ సర్పంచ్ రాచమల్ల సిద్దేశ్వర్, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్, సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్, హమీదుల్లా నగర్ మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేత రాచమల్ల సురేష్, శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, గొల్లపల్లి 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్, మల్కారం సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ బూరుకుంట సతీష్,గొల్లపల్లి మాజీ సర్పంచ్ జిట్టే సిద్ధులు, శంషాబాద్ శ్రీ వెండికొండ సిద్ధేశ్వర స్వామి ఆలయ ఫౌండర్ ట్రస్టీ మరియు బీఆర్ఎస్ నేత మడపతి పరమేశ్వరి నరేందర్ దంపతులు, బీజేపీ సీనియర్ నేత కరుణాకర్ రెడ్డి, కొత్తూరు వ్యవసాయ శాఖ అధికారి పత్లావత్ గోపాల్, గొల్లపల్లి గౌడ సంఘం నేత కొండ గణేష్ గౌడ్, జర్నలిస్ట్ సూర్యనారాయణ జర్నలిస్ట్ నర్సింగ్ కు ఆపన్న హస్తం అందించారు. వైద్యం కోసం తమ వంతు సాయంగా ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఆపన్న హస్తం అందించిన పలువురు నేతలు,సామాజికవేత్తలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు నర్సింగ్ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.







# సీఎం సహాయనిధి పథకం పేదలకు వరం

- గడ్డం శేఖర్ యాదవ్
- శంషాబాద్ (మం)లోని నర్కూడలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన గడ్డం శేఖర్ యాదవ్






**రాజేంద్రనగర్,నవంబర్ 23 (నగరనిజం ప్రతినిధి):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు ఒక గొప్ప వరం లాంటిదని శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. వైద్య సహాయం కోసం ఆర్థిక స్తోమత లేదు అర్హులైన నిరుపేదలంతా సీఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడలో ఆదివారంనాడు లబ్ధిదారులైన పాయల మల్లేష్ యాదవ్ కు 82,500, మహమ్మద్ ఖలీల్ సిద్ధికి కి 35,000 సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడిన గడ్డం శేఖర్ యాదవ్.... వైద్యం సామాన్యుడికి అందని ద్రాక్షగా మారుతున్న తరుణంలో ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఒక గొప్ప వరంలా పనిచేస్తుందని చెప్పారు. వివిధ వైద్య సేవల కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందే నిరుపేదలు సీఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ తొంట గౌతమి అశోక్, స్థానిక కాంగ్రెస్ నేతలు మల్లేష్ యాదవ్, పండు, అజీజ్, ఇంతియాజ్, పాండు యాదవ్, శ్రీనాథ్, జగదీష్, సందీప్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- వేములకొండలో ఆనందోత్సాహం
- ముందుండి పేదలకు అండగాలి
- ఎమ్మెల్యే అనిల్ రెడ్డి లబ్ధిదారుల హృదయాలు హర్షధ్వానాలతో



**వలిగొండ నవంబర్23( నగర నిజం ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో పేదల గృహాల కలలు నిజమవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల మంజూరు చేయడంతో గ్రామంలో సంతోష వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన లబ్ధిదారుడు అమ్మటి మోహన్, నాగమణి కుటుంబాలకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయగా, కొత్త ఇళ్ల వద్ద దర్వాజా నిలబెట్టి పూజ కార్యక్రమం నిర్వహించార్పుడు ఏర్పుల వెంకటేశం, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎస్కే రసూల్, సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు, కాటిగాల రమేష్, కాటి గాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలు నాగమణి మాట్లాడుతూ "ఏళ్ల తరబడి ఇల్లు కట్టలేక ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకుంది. ముఖ్యంగా ఎమ్మెల్యే అనిల్ రెడ్డి గారికి మా కృతజ్ఞతలు," అని భావోద్వేగంగా తెలిపారు.గ్రామ ప్రజలు కూడా "పేదల ఇంటి కల నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న మా ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు," అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందనే నమ్మకాన్ని మరోసారి రుజువు చేసిన వేడుకగా వేములకొండ కార్యక్రమం నిలిచింది.

# దమయపల్లిలో ఇందిరమ్మ చీరలు పంపిణీ




**నవంబర్ 23,(నగరనిజం ప్రతినిధి)**కోయిలకొండ మండలం దమయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో మహిళలను ఉన్నతమైన స్థాయిలో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మాయిపల్లి కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,రవికుమార్,రాజు నాయక్,శివకుమార్ గౌడ్,ఆంజనేయులు, రంగా,బోయపుల్లప్ప,ఈ.పుల్లప్ప గౌడ్,రమేష్,చెన్నయ్య, మాధవులు,గౌస్ పాషా,శ్రీను, మల్లయ్య,శంకర్ మరియు కార్యకర్తలు పాల్గొంటూ హర్షం వ్యక్తం చేశారు.

# మీర్ పేట్ శ్రీ చైతన్యలో నాసా కిట్స్ పంపిణీ




**మీర్పేట్ నవంబర్ 23 (నగర నిజం) :**మీర్పేట్ శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఓ సైంటిస్ట్ బి మహేష్, మీర్పేట్ కార్పొరేటర్ జి రేఖా లక్ష్మణ్ పాల్గొన్నారు.సైంటిస్ట్ బి మహేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేందుకు నాసా కిట్స్ ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి శాస్త్రీయ ఆలోచన అవసరమని చెప్పారు. నాసా వంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆలోచనా శక్తి, పరిశోధనా దృక్పథం పెంపొందించేందుకు వేదికవుతాయని చెప్పారు.పాఠశాల ప్రిన్సిపల్ డి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు శ్రీ చైతన్య యాజమాన్యం ప్రతీ ఏడాది కొత్త కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన నాసా పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధికంగా పాల్గొని మంచి ఫలితాలు సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సంవత్సరం మరింత మంది విద్యార్థులు పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రఘువంశీ కోఆర్డినేటర్, వేణుగోపాల్ అకాడమిక్ డీన్, నాసా ఇంచార్జ్ డి రమణరెడ్డి, ఇంచార్జీలు, హెచ్ ఓ డీలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం విజయవంతంగా నిర్వహించింది.









# కన్నుల పండువగా అయ్యప్పస్వామి మహా పడిపూజ....

హైదరాబాద్ నవంబర్ 23 (నగరనిజం న్యూస్ )బీ గురుస్వామి మనుబోతుల రాంబాబు ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్ శ్రీ సాయిరెసిడెన్సీలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని కేశవ గురుస్వామి చేత ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. గణపతి హొమంతో పూజ కార్యక్రమంతో ప్రారంభమై అయ్యప్పస్వాముల నామస్మరణలతో ఖర్కానలైన్ ప్రాంతమంతా సాయంత్రం వరకు కొనసాగింది. ఈ అయ్యప్ప పూజలో ఎం.ఝాన్సీ, గోవర్ధన్రెడ్డి, కిరణ్సాగర్,కత్తుల మధు,పాండు, రజనీ, ప్రేమ్కుమార్,భోగ వెంకటయ్య, రమేశ్, భోగస్వామి, రాములు, చారి, అయ్యప్పస్వాములు హాజరై అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు.

# సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త చిదుముల రామారావు భార్య పార్థివ దేహానికి నివాళ్లు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో) నవంబర్ 23,** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లో గల బారుగూడెం 18 వ వార్డు కి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త చిదుముల రామారావు గారి భార్య ఉమా అనారోగ్య కారణాలతో మరణించారు.అట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టి కి తీసుకు రాగ , రామారావు గారి స్వగృహానికి వెళ్లి వారి భార్య ఉమా పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తన వంతు సహాయంగా అయిదు వేల రూపాయలు అంత్యక్రియలు నిమిత్తం అందించారు. వారితో పాటు మాజి సర్పంచ్ పల్లెర్ల. పాండు,స్థానిక కాంగ్రెస్ నాయకులు యాకోబ్, కొంపల్లి మహేష్,మారబోయిన. అజయ్ కుమార్, ఎన్నబోయిన. లక్ష్మీనారాయణ, బొడ్డు. మల్లేశం, ఎన్నబోయిన. నాగరాజు, కుటుం బరావు, కోటయ్య, అంజయ్య, పరమేష్, సాయి,ము న్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, భద్ర చారి మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# 46 డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





- ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి...
- తుమ్మల యుగంధర్

**ఖమ్మం నగర నిజం ప్రతినిధి** స్థానిక 46 డివిజన్ జూబ్లీ పురలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో శరత్ మాక్సిజన్ కంటే ఆసుపత్రి, శ్రీ సాయిరాం హాస్పిటల్స్, మరియు శ్రీ సాయి కేర్ డెంటల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆహార అలవాట్లను సమీక్షించుకోవాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి అని వారు కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లను అభినందించారు. దీనికి సహకరించిన హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది ప్రజలు వైద్య సదుపాయం పొందారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని సదుద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, గతంలో కూడా చాలాసార్లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని వారు తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా హాస్పిటల్స్ నందు చేపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా హాస్పిటల్స్ సిబ్బంది, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగాండ్ల దీపక్ చౌదరి, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు నాలం సతీష్, సింగం అంజయ్య, తొగరు భాస్కర్, భోజడ్ల సత్యనారాయణ, దయ్యాల నాగేశ్వరరావు బాల్దే నాగేశ్వరరావు, కాటం కొమరయ్య, జెట్ట కృష్ణయ్య, కాటం యాదయ్య, ఎమ్మె రామకృష్ణ, గోనెల రవిశంకర్ కన్నం రమేష్, అల్లె సాయికిరణ్, సుదగాని మల్లికార్జున్, గర్నకోటి నారాయణ, ఊటుకూరి ఆంజనేయులు, వేముల విజయ్, కర్రె వినోద్, కాసం శ్రీకాంత్, ఎరుకన బోయిన వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ మియా, కేసోజు వీరాచారి వెలిశాల వెంకటేశ్వర్లు, షేక్ నజీర్, షరీఫ్, మోటె జగదీష్, బచ్చసాయి, బండ నరేష్ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE